క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలి

గుండాల : తమ సమస్యలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఇన్‌చార్జ్ ఎంపీడీఓ దేవేందర్‌రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీవో సలీమ్, పంచాయతీ కార్యదర్శులు దయాకర్ రెడ్డి, మునావర్, ప్రియాంక, విజయ, సరిత, నాగరాజు, రమేష్, సైదులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకే ఇళ్లు నిర్మించుకోవాలి

మోత్కూరు : ప్రభుత్వ నిబంధనల మేరకే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలని మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై వార్డు ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో మేనేజర్ ప్రభాకర్, ఏఈ సాగర్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శ్రవణ్‌కుమార్, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏఓ ముత్యాల నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఈ కార్యక్రమానికి హాజరై వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు.

చదువులో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలి



పురస్కారం అందజేస్తున్న ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి

చౌటుప్పల్ : విద్యార్థులు చదువులో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు సోమవారం బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్, పాలకూర్ల శివయ్య స్మారక ఫౌండేషన్‌లు సంయుక్తంగా అందజేసేజ్ఞాన విజ్ఞాన పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా ఫౌండేషన్‌ల చైర్మన్‌లు బడుగు శ్రీరాములు, పాలకూర్ల మురళి, పోలోజు రాజుచారి, పోలోజు వెంకటాచారి, శేఖర్, అక్షయ, తల్లిదండ్రులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కాంగ్రెస్ మండల నాయకుడు బందెల ఆనంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూషన్, బాబు, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ బండి సంజయ్‌ను కలిసిన నాయకులు



బండి సంజయ్‌ను సన్మానిస్తున్న నాయకులు

చౌటుప్పల్ : మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కరించాలని కోరుతూ పలువురు బీజేపీ నాయకులు సోమవారం ఎంపీ బండి సంజయ్‌కుమార్‌ను కరీంనగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల జంగయ్య, ఊడుగు వెంకటేశం, ఊడుగు యాదయ్య, గట్టు మొగులయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

మోటకొండూర్: ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాస్ పథకాలను అర్హులకే అందించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. నిరసన తెలిపిన వారిలో బీఆర్ఎస్ నాయకులు ఎగ్గిడి కృష్ణ, బొట్ల నర్సింహ్మా, జివిలికపల్లి వెంకటేష్, బొట్ల పాండు, బొట్ల మహేష్, బాల్ద లింగం, బాల్ద ఐలయ్య, దడిగె మధు, నల్ల జహంగీర్, నక్కిర్త ఉప్పలయ్య, పల్లపు మధు, వంగపల్లి సురేష్, బొట్ల ప్రశాంత్, నవీన్ ఉన్నారు.

ఎల్ఓసీ అందజేత

వలిగొండ : మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన మర్ల పవిత్రకు మంజూరైన రూ.2.50లక్షల ఎల్ఓసీని సోమవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మామిడి సత్తిరెడ్డి, పబ్బు ఎల్లయ్య, జైసింహా రెడ్డి, నరేంద్ర చారి, అంజిరెడ్డి, నిషాకర్ రెడ్డి, మరల నరసింహ, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం..

గుండాల : మండలంలోని బండకొత్తపల్లి గ్రామానికి చెందిన చీకటి సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు గద్వాల ఉపేందర్ సోమవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం పనులు.. రెండేళ్లకే పగుళ్లు !

- నూనెగూడెంలో రూ.70లక్షలతో 2023లో నిర్మించిన సీసీరోడ్డు
- పనుల్లో నాణ్యత పాటించకపోవడంతో కంకరతేలి బీటలు వారిన రోడ్డు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు



బీటలు వారిన సీసీరోడ్డు



కంకర తేలి అధ్వానంగా ఉన్న సీసీరోడ్డు

గుండాల : పదికాలాల పాటు నాణ్యతగా ఉండాల్సిన సీసీరోడ్డు రెండేళ్లయినా గడవకముందే పగుళ్లు పట్టి అక్కరకు రాకుండా పోతున్నాయి. మండలంలోని నూనెగూడెం గ్రామంలో వ్యవసాయ బావుల వద్దకు వెళ్లేందుకు 2023లో రూ.70లక్షల ఈజీఎస్ నిధులతో 1.8కిలోమీటర్ల మేర సీసీరోడ్డు వేశారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో సీసీరోడ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించలేదు. దీంతో సీసీరోడ్డు వేసిన రెండేళ్లకే రోడ్డు రెండుగా చీలిపోయి నెర్రెలు బారింది. పలు చోట్ల సిమెంట్ కొట్టుకుపోయి కంకరతేలింది. సీసీ రోడ్ల పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడం, క్యూరింగ్ సక్రమంగా చేపట్టక పోవడంతోనే రోడ్డు పగుళ్లు ఏర్పడుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. లక్షల రూపాయల నిధులు వెచ్చించి వేసిన రోడ్డు రెండేళ్లకే ధ్వంసమవుతుండడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్డుకు ఇరువైపులా మట్టి సైతం పోయక పోవడంతో ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు రోడ్డు కిందికి దిగలేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పనులు చేపట్టిన సదరు కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలని..పగుళ్లు పట్టిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



నూనెగూడెంలో వ్యవసాయ బావుల వద్దకు వెళ్లేందుకు వేసి సీసీరోడ్డు పనుల్లో సదరు కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించ లేదు. దీంతో రోడ్డు వేసి రెండేళ్లయినా గడవకముందే సీసీ రోడ్డంతా పగిలిపోయి రెండుగా చీలింది. కంకర తేలి అధ్వానంగా తయారైంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సదరు కాంట్రాక్టర్‌పై చర్య తీసుకుని రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నాం.

– కప్పరి నాగిరెడ్డి, రైతు, నూనెగూడెం

పత్రికా స్వేచ్ఛను హరించడం సరికాదు



యాదగిరిగుట్టలో నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు, వివిధ పార్టీల నాయకులు

భువనగిరి : పత్రికా స్వేచ్ఛను హరించడం సరికాదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ అన్నారు. సాక్షి టీవీ రిపోర్టర్ కొమ్మినేని శ్రీనివాస్‌రావు అక్రమ అరెస్టును నిరసిస్తూ సోమవారం స్థానిక బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద జర్నలిస్టులు, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు యంబ నర్సింహులు, టీయూడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోల్పుల వివేకానంద, టీయూడబ్ల్యూజే ఐజేయూ ప్రింట్‌మీడియా పట్టణఅధ్యక్షుడు మరికొండ మల్లేష్, ఎలక్ట్రానిక్ పట్టణ కమిటీ అధ్యక్షుడు పాములపర్తి లక్ష్మీనారాయణచారి, జర్నలిస్టు సంఘాల నాయకులు మెరుగు చెన్నయ్య, కూరెళ్ల మల్లేష్‌చారి, అరె కుమార్, మాటూరి వెంకటేశ్వర్లు, పాక జహంగీర్, గడసందుల నాగరాజు, దేవరపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ జమాలోద్దీన్, నిమ్మల సురేష్‌గౌడ్, ఎండీ ఇంతి యా జ్, మహాంకాళి శ్రీకాంత్‌చారి, సుజావుద్దీన్, కనక బాలకృష్ణ, బీఆర్ఎస్ పట్టణ కమిటి అధ్యక్షుడు ఏవి కిరణ్‌కుమార్, కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, బబ్లూ, తాడూరి నర్సింహ్మా, అమృత్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు చేయడం తగదు

యాదగిరిగుట్ట: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నించిన సాక్షి సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస్‌రావును అరెస్టు చేయడం తగదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి భరత్‌గౌడ్, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు కలకొలను సతీష్ రాజ్ అన్నారు. కొమ్మినేని శ్రీనివాస్‌రావు అక్రమ అరెస్టును నిరసిస్తూ యాదగిరిగుట్ట పట్టణంలో సోమవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, సీపీఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు చెన్న రాజేష్, మాధాని నవీన్, జర్నలిస్టులు కళ్లెం సంపత్, నల్లా ఇంద్రసేనారెడ్డి, వడ్లకొండ భరత్, లింగాల సుధాకర్, జగిని విజయ్, బద్ద అమర్‌నాథ్, బి.నరేష్, ఫొటో జర్నలిస్టు కర్రె గణేష్, వివిధ పార్టీల నాయకులు కర్రె శ్యాం, అజయ్, శేఖర్, వీరేశ్, రాజు తదితరులున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



రాజాపేట : ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

బొమ్మలరామారం : అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందజేయడమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సోమవారం మంజూరు పత్రాలు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ రాజా త్రి విక్రమ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రాజేష్, డైరెక్టర్ దేశెట్టి చంద్రోశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ బాల్ నర్సింహ, మాజీ సింగిల్ విండో చైర్మెన్ మోకు మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్, శ్రీరాములు నాయక్, రామిడి జంగారెడ్డి, భగవంతరెడ్డి, సత్యనారా యణ, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

రాజాపేట: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అదేవిధంగా కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనిత, ఎంపీడీఓ నాగవేణి, ఎంపీ ఓ ఆవుల కిషన్, హౌసింగ్ డీఈ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలరాజు గౌడ్, రాంజీ నాయక్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

యాదగిరిగుట్ట రూరల్ : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గణేష్ నాయక్, ఎంపీడీఓ నవీన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమర్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం,గుండ్లపల్లి భరత్ గౌడ్, ఎరుకల హేమేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల ప్రొసిడింగ్ కాపీలను సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ మోతిలాల్, తహసీల్దార్ దేశ్యానాయక్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ శ్రీరాములు, ధనావత్ శంకర్ నాయక్, చాడ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



ఆత్మకూరు(ఎం) : లింగరాజుపల్లిలో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

రాజాపేట : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ చందా రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని పాముకుంట గ్రామంలో బడిబాట గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని అన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను వివరించారు. ఈ సమావేశంలో గ్రామ ప్రత్యేక అధికారి చంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యాయులు సత్యానంద్, ధనలక్ష్మి, నరేష్‌రెడ్డి, రంగ నరేష్, నవీన్, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

తుర్కపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దత్తాయిపల్లి, కోనాపూర్ గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న వసతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కె. శాంతకుమారి, గీత, రాజశేఖర్, వీరస్వామి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం లింగరాజుపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న వసతులను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కురగంటి శ్రీనువాస్‌రావు, వెంకటనర్సయ్య, శంకర్, విజయ్, శమీమ్, త్యాగరాజు చారి, శేఖర్, సమీనాభేగం, నాగమల్లు, రవీందర్ పాల్గొన్నారు.

పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు అందజేత

భూదాన్‌పోచంపల్లి : పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులందరికీ ఉచితంగా పాఠ్య, నోటు పుస్తకాలు, యూనిఫామ్ అందజేస్తామని ఎంఈఓ ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఆయా ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై నిర్లక్ష్యం వహించొద్దు



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ నాగిరెడ్డి

మోత్కూరు : ఉపాధి హామీ పనులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీఆర్‌డీఓ బి.నాగిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై 15వ విడత సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనకబండ, రాగిబావి గ్రామాల్లో రికార్డుల మెయింటనెన్స్ సరిగా లేదని, సంబంధిత పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరో రూ.1000 జరిమానా విధించారు. క్యాలిక్యులేషన్ మిస్టేక్ వల్ల కూలీలకు అదనంగా చెల్లించిన టెక్నికల్ అసిస్టెంట్ల నుంచి రూ.8510 రికవరీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పి.యాదయ్య, జిల్లా అదనపు విజిలెన్స్ అధికారి మండడి ఉపేందర్‌రెడ్డి, ఎంపీడీఓ డి.బాలాజి, ఉపాధి హామీ విజిలెన్స్ మేనేజర్ ఆదిత్యవర్ధన్, ఎస్ఆర్‌పి పాండురంగం, ఏపీవో కరుణాకర్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. ఓపెన్ ఫోరంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు మాత్రమే పాల్గొనడం గమనార్హం.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

బీబీనగర్: రాష్ట్ర మంత్రవర్గ విస్తరణ సామాజిక న్యాయం పాటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కొలను నిఖిల్‌రెడ్డి, శివచరణ్, ప్రవీణ్, వాసుదేవ్‌రెడ్డి, శ్రీధర్, శ్రీనివాస్, ప్రదీప్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

మోత్కూరు : 'అమ్మ పేరిట ఒక మొక్క' నాటమంటూ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని పనకబండ గ్రామంలో సోమవారం పలువురు బీజేపీ నాయకులు అమ్మ పేరు మీద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల ఉపాధ్యక్షులు రాధారపు మల్లేష్, మండల కార్యదర్శి బత్తిని సతీష్, నాయకులు నల్లబోగుల వెంకటేష్, నిలిగొండ జయమ్మ, రాదారపు మణి, పైళ్ల సోమేష్, అంజయ్య, పరశురాములు, అండాలు, పద్మ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని వినతి

ఆత్మకూరు(ఎం): మండలంలోని సింగారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మందుల వెంకటయ్య–మంజుల దంపతులు సోమవారం మండల పరిషత్ కార్యాలయ అధికారులు ఎలిమినేటి లోకేశ్వర్‌రెడ్డి, ఎంపీఓ పద్మావతికి వినతి పత్రం అందజేశారు. తమకున్న పూరి గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైందని ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి ఆదుకోవాలని వినతిపత్రంలో కోరారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

భువనగిరి : మండలంలోని వీరవెల్లి గ్రామంలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఆదినారాయణ, నానం కృష్ణ, రేగు శ్రీశైలం శ్రీను, ముత్తయ్య, కృష్ణ, పెద్దగౌడ్, జగదీష్, స్వామి పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు, వేతనాలు విడుదల చేయాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

భువనగిరిటౌన్ : పాఠశాల మధ్యాహ్న భోజన వంట కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. సోమవారం వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ భాస్కర్ రావులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గుల వసంత, జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు అనసూర్య, పారిజాత, స్వేత, పూర్ణ మా, రమ, లక్ష్మమ్మ, రమ, వరలక్ష్మి, రత్న, జాన్సీ, రూప, మున్ని, లక్ష్మి, రేణుక, వెంకటమ్మ, పా రిజాత, పుష్ప, గంగమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కల్యాణ మహోత్సవం



భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న అర్చకులు

వలిగొండ : మండలంలోని చిత్తాపురం గ్రామంలోని సీతా రామచంద్రస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి వారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వేద పండితులు డింగిరి శేషా చార్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కందాటి సోమిరెడ్డి, నాయకులు ఏనుగు మల్లారెడ్డి, ఆరూర్ నర్సింహ, బద్దం సంజీవరెడ్డి, చిలుగూరి సత్తిరెడ్డి, కాసుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త వేరుచేయాలి



తడి, పొడి చెత్తను వేరు చేసిన డబ్బాలను పరిశీలిస్తున్న జ్యోత్స్న

యాదగిరిగుట్ట: ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందివ్వాలని సీడీఎంఏ అడిషనల్ డైరెక్టర్ జ్యోత్స్న సూచించారు. మున్సిపాలిటీలో వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో ఆమె పర్యటించారు. మున్సిపాలిటీల్లోని మురికి కాల్వలో పేరుకుపోయిన చెత్త, చెదారాన్ని తీసుకెళ్లి డంపింగ్ యార్డులో వేయాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట మున్సిపల్ కమిషనర్ కమిషనర్ అజయ్ కుమార్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పి.సురేందర్, ఇంచార్జీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ దండు కిరణ్‌బాబు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గంధమల్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు



మాట్లాడుతున్న కర్రె వెంకటయ్య, నాయకులు

యాదగిరిగుట్ట: గంధమల్ల ప్రాజెక్టు నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి విమర్శించారు. యాదగిరిగుట్ట పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత బీఆర్ఎస్ హయంలోనే గంధమల్ల ప్రాజెక్టును నిర్మాణం చేసేందుకు కేసీఆర్ డిజైన్ చేశారని, కానీ కాంగ్రెస్ నాయకులు అప్పట్లో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టకుండా అడ్డుపడ్డారన్నారు. మెడికల్ కళాశాలకు 2023లోనే రూ.182కోట్ల నిధులు మంజూరు చేయిస్తే మెడికల్ కళాశాల తామే తీసుకువచ్చామని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డిలను విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, పార్టీ మండల సెక్రటరీ జనరల్ కసావు శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్య, సీనియర్ నాయకులు మిట్ట వెంకటయ్య, కొన్యాల నర్సింహరెడ్డి, కవిడే మహేందర్, లింగం యాదవ్, సతీష్‌రాజ్, యాకూబ్, సీస శేఖర్, సాయి చరణ్ పాల్గొన్నారు.

ఏఎస్‌డబ్ల్యూఓ తారాబాయిపై చర్య తీసుకోవాలని వినతి

భువనగిరిటౌన్ : భువనగిరి కలెక్టరేట్‌లో 4వ తరగతి ఉద్యోగి కృష్ణపై దుర్భాషలాడుతూ దాడి చేసిన రామన్నపేట ఏఎస్‌డబ్ల్యూఓ తారాబాయిసపై చర్య తీసుకోవాలని కోరుతూ రెవెన్యూ అసోసియేషన్, తెలంగాణ క్లాస్–4 ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సోమవారం కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో బాధితుడు కృష్ణ, నాలుగవ తరగతి ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె.సురేష్ , రామారావు, శ్రీకాంత్, సర్జి, జల కుమారి,సురేష్ అర్చన, స్వాతి దినేష్, ప్రణయ్, రాజు, మహేష్, వినోద్, రమేష్, గిరి సుదర్శన్, రాము, కిరణ్, నర్సింహ, జగన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

టీఎన్‌జీఓ ఆధ్వర్యంలో..

అటెండర్‌పై దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలని టీఎన్‌జీఓ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ధరణికోట భగత్, కార్యదర్శి ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో వ్యవసాయశాఖ భవనాల కూల్చివేత



కూల్చివేయనున్న వ్యవసాయ శాఖ కార్యాలయ భవనాలు

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లోని వ్యవసాయ శాఖ కార్యాలయ భవనాలు త్వరలోనే కూల్చివేయనున్నారు. పట్టణ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న 30పడకల ఆస్పత్రి స్థానంలో 100 పడకల ఆస్పత్రి మంజూరైంది. అందుకు సంబంధించిన పనులు పూర్తి కావొచ్చాయి. అయితే ఈ ఆస్పత్రి ప్రధాన ద్వారానికి ముందు భాగంలోనే వ్యవసాయ శాఖ కార్యాలయ భవనాలు ఉన్నాయి. ఆసుపత్రికి వచ్చే అంబులెన్స్‌లు, రోగుల వాహనాలు సజావుగా రాకుండా వ్యవసాయ శాఖ భవనాలు అడ్డుగా ఉండడంతో ఈ భవనాలు కూల్చాలని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇదిలా ఉంటే ఈ భవనం కూల్చివేస్తే రైతులకు సేవలందించేందుకు ప్రత్యామ్నాయంగా మరో భవనాన్ని నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



భూదాన్‌పోచంపల్లి : రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



అడ్డగూడూరు : డీ రేపాకలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ శేషగిరిరావు

యాదగిరిగుట్ట రూరల్: రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ అన్నారు. మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలో సోమవారం భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీకాంత్ గౌడ్, విజయసింహారెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

బీబీనగర్ : మండలంలోని జమీలాపేట, రాయరావుపేట గ్రామాల్లో సోమవారం భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, డీటీ భగత్, ఆర్ఐ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : భూ భారతితో భూ సమస్యలు పరిష్కారమవుతాయని డిప్యూటీ తహసీల్దార్ పజ్జూరు సిద్దార్థకుమార్ అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని డీ.రేపాక గ్రామంలో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు , డిప్యూటీ తహసీల్దార్ నర్సింహారావు, ఆర్ఐ రాజేష్ , సిబ్బంది రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతీ దరఖాస్తును పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తహసీల్దార్ పి.జ్యోతి అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎం.ఉపేందర్, ఆర్ఐలు జె.సుమన్, దాసరి శ్రీనివాస్, మండల గణాంక అధికారి జి.కృష్ణ, సర్వేయర్ ఖాజా, సిబ్బంది ఇంద్రకుమార్, ప్రభుదాస్, హరిబాబు, నర్సయ్య, వీరయ్య, మౌనిక పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని సంగెం, వెల్వర్తి గ్రామాల్లో సోమవారం భూ భారతి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ పల్లవి రైతులతో మాట్లాడారు. కార్యక్రమం లో తహశీల్దార్ దశరథ, రెవెన్యూ అధికారులు మనోహర్, కర్ణాకర్ రెడ్డి, నాగేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తుర్కపల్లి : భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ దేశ్యానాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిన్న లక్ష్మాపూర్, మాదాపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కల్పన, ఆర్ఐ జహంగీర్, సలీం, సర్వేయర్ శ్రీనివాస్, రఘురామరావు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని మరిపడిగ, సుద్దాల గ్రామాల్లో సోమవారం భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.హరికృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ నీలిమ, ఎంఆర్ఐ అనసూర్య, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల, అలీనగర్ గ్రామాల్లో సోమవారం రెవెన్యూ రె సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి. శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఆర్ఐలు గుత్తా వెంకట్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, సీనియర్‌అసిస్టెంట్ మాధురి, జూనియర్ అసిస్టెంట్ సౌజన్య, రహీం షరీఫ్, కరుణాకర్, నాయకులు కాసుల అంజయ్య, పాటి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలో సోమవారం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనిత, డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్ఐలు రమేష్, నర్సింహులు పాల్గొన్నారు.